Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

A. P. LEGISLATURE LIBRARY - 9 JUL 2020 VELAGAPUDI

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 8] AMARAVATI, TUESDAY, 16th JUNE 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th June, 2020.

## L. A. BILL No. 8 of 2020.

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Amendment) Act, 2020. Short title and commencement

(2) It shall be deemed to have come in to force with effect on and from the 1st March, 2020.

2. In the Andhra Pradesh Value Added Tax Act, 2005, in Schedule-VI, in the Table, Amendment to schedule-VI.

Act No. 5 of 2005.

(i) in column No. (4), "rate of tax", against item No.2 "Petrol", for the expression "31% + Rs.2/- per litre", the expression "31% + Rs. 2.76/- per litre", shall be substituted;

(ii) in column No. (4), "rate of tax", against item No. 5 "All kinds of Diesel Oils including C-9", for the expression "22.25% + Rs.2/- per litre", the expression "22.25% + Rs. 3.07/- per litre", shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Value Added Tax Act, 2005 was introduced in the State of Andhra Pradesh with effect from 01-04-2005 to levy and collect taxes on sale of goods. Under the said Act, Petrol and Diesel are taxed @ 31% + Rs2/- per litre and 22.25% + Rs.2/- per litre respectively on the sale price at the point of first sale in the State under items 2 and 5 of Schedule-VI of the said Act.

In order to capture the tax fully on the retail sale prices and with a view to have a uniform tax rate with the neighboring state of Telangana, Government have revised the tax rates on diesel from 22.25% + Rs.2/- per litre to 27% and on petrol from 31% + Rs.2/- per litre to 35.20% with effect from 30-01-2020 vide notification in G.O.Ms.No.19, Rev (CT-II) Dept, Dt:29-01-2020. Subsequently, it is found that fluctuating crude oil prices internationally are affecting retail sale prices of diesel and petrol and creating uncertainty in the tax revenues from these two commodities. Under these circumstances, Government have decided to revive the earlier tax structure of one variable component and one fixed component and revised the tax rates on diesel from 22.25% + Rs.2/- per litre to 22.25% + Rs.3.07/- per litre and on petrol from 31% * Rs.2/- per litre to 31% + Rs.2.76/- per litre.

Accordingly, Government have issued notification under sub-section (1) of Section 79 of A.P. VAT Act, 2005 vide G.O.Ms.No.68, Revenue (CT-II) Dept, Dated: 29.02.2020 duly modifying the earlier notification issued in G.O.Ms.No.19, Rev (CT-II) Dept, Dt:29-01-2020.

As per the provisions of Section 79(2), where a notification has been issued under Sub-section (1), a bill shall, unless the notification in the mean time is rescinded, be introduced in the Legislative Assembly, as soon as may be, but in any case during the next session of the Legislative Assembly following the date of issue of notification, to give effect to the notification.

This Bill seeks to give effect to the notification issued in G.O.Ms.No.68, Rev (CT- II) Dept, Dated: 29.02.2020 as mandated under Section 79(2) of the Andhra Pradesh Value Added Tax Act, 2005.

**KALATHUR NARAYANA SWAMY**
DEPUTY CHIEF MINISTER
(COMMERCIAL TAXES & EXCISE).

## FINANCIAL MEMORANDUM

The proposed Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2020 seeks to revise the tax rates on petrol and diesel. The revision will result in a revenue gain of Rs.566 Cr per annum approximately.

KALATHUR NARAYANA SWAMY
DEPUTY CHIEF MINISTER
(COMMERCIAL TAXES & EXCISE)

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

***

The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KALATHUR NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER,
(COMMERCIAL TAXES & EXCISE).

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, జూన్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2020లోని 8వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బైఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2020, మార్చి, 1వ తేదీ న మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని అనుసూచి-VIలోని పట్టికలో,- అనుసూచి-VIకు సవరణ. 2005లోని 5వ చట్టము.

(i) 4వ గడి "పన్ను రేటు"లో రెండవ ఐటము "పెట్రోల్"కు ఎదురుగా "లీటరు ఒక్కింటికి 31%+రూ.2/-"లు అను పదబంధమునకు బదులుగా "లీటరు ఒక్కింటికి 31%+రూ.2.76/-లు" అను పదబంధమును ఉంచవలెను;

(ii) 4వ గడి "పన్ను రేటు"లో 5వ ఐటము "సి-9తో సహా అన్ని రకముల డీజిల్ ఆయిల్స్"కు ఎదురుగా "లీటరు ఒక్కింటికి 22.25%+రూ.2/-"లు అను పదబంధమునకు బదులుగా "లీటరు ఒక్కింటికి 22.25%+రూ.3.07/-"లు అను పదబంధమును ఉంచవలెను.

## ఉద్దేశాలు – కారణాలు

వస్తువుల అమ్మకంపై పన్నులను విధించి మరియు వసూలు చేయుటకు గాను, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను 1-4-2005వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది. సదరు చట్టము క్రింద, సదరు చట్టపు అనుసూచి–VI లోని 2 మరియు 5 ఐటముల క్రింద రాష్ట్రంలోని మొదటి అమ్మకపు పాయింటు వద్ద అమ్మకపు ధరపై పెట్రోలు మరియు డీజిలు మీద వరుసగా లీటరు ఒక్కింటికి 31%+రూ. 2/–లు మరియు 22.25%+రూ. 2/–లు పన్నును విధించడం జరిగింది.

రిటైల్ అమ్మకపు ధరలపై పన్నును పూర్తిగా పొందటానికిగాను మరియు పొరుగు రాష్ట్రం తెలంగాణాతో సమానంగా ఒకే విధమైన పన్ను రేటును కలిగివుండే ఉద్దేశ్యంతో ప్రభుత్వము, 29-1-2020వ తేదీగల రెవిన్యూ (సిటి–II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.19లోని అధిసూచన ద్వారా 30-1-2020 నుండి డీజిలు మీద లీటరు ఒక్కింటికి 22.25% + రూ.2/–ల నుండి 27%కు మరియు పెట్రోలుపై లీటరు ఒక్కింటికి 31% + రూ.2/–ల నుండి 35.20%కు పన్ను రేట్లను సవరించింది. దరిమిలా, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల హెచ్చుతగ్గుల కారణంగా, డీజిలు మరియు పెట్రోలు రిటైల్ అమ్మకపు ధరలు ప్రభావితమై, ఈ రెండు సరకుల నుండి పన్ను ఆదాయములలో అనిశ్చితి నెలకొన్నట్లుగా గమనించడమైనది. ఈ పరిస్థితులలో, ఒక అస్థిరమైన విభాగము మరియు ఒక స్థిరమైన విభాగము అను ఇదివరకటి పన్ను స్వరూపాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వము నిర్ణయించింది. మరియు డీజిలు మీద లీటరు ఒక్కింటికి 22.25% + రూ.2/–ల నుండి 22.25% + రూ.3.07/–లకు మరియు పెట్రోలుపై లీటరు ఒక్కింటికి 31% + రూ.2/–ల నుండి 31% + రూ.2.76/–లకు పన్ను రేట్లను సవరించింది.

ఆ ప్రకారంగా ప్రభుత్వము, 29-1-2020వ తేదీగల రెవిన్యూ (సిటి–II) శాఖ, జి.ఓ. ఎంఎస్.నెం.19లో జారీచేసిన పూర్వపు అధిసూచనను తగిన విధంగా మార్పుచేస్తూ 29-2-2020 తేదీగల రెవిన్యూ (సిటి–II) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.68 ద్వారా ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టము, 2005లోని 79వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచనను జారీచేసింది.

79(2)వ పరిచ్ఛేదములోని నిబంధనల ప్రకారం ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒక అధిసూచనను జారీచేసినపుడు, అట్టి అధిసూచన రద్దు చేయబడిననే తప్ప, వీలైనంత త్వరగా. అయితే ఎట్టి సందర్భంలోనూ అధిసూచన జారీ తేదీ తరువాత వచ్చే తదుపరి శాసనసభ సమావేశములో సదరు అధిసూచనను అమలుపరచుటకై ఒక బిల్లును ప్రవేశపెట్టవలెను.

ఈ బిల్లు, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని 79(2) పరిచ్ఛేదము క్రింద ఆదేశించినట్లుగా 29-2-2020వ తేదీగల రెవిన్యూ (సిటి–II)శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.68లో జారీచేసిన అధిసూచనను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు ఆబ్కారీ

## ఆర్థిక వివరణ

ప్రతిపాదిత ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2020, పెట్రోలు, డీజిల్‌పై పన్ను రేట్లను సవరించుటకు ఉద్దేశించినది. సవరణ ద్వారా సంవత్సరానికి దాదాపు రూ.566 కోట్ల ఆదాయం సమకూరనున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు అబ్కారీ

LIBRARY
- 9 JUL 2020
VELAGAPUDI

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

A.P. LEGISLATURE LIBRARY - 9 JUL 2020 VELAGAPUDI

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు అబ్కారీ

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.